షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 14 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## క్యాబినెట్ విస్తరణపై

# నో క్లారిటీ!

- కేబినెట్ విస్తరణకు అడగడుగునా అడ్డంకులు
- సీఎం రేవంత్ రెడ్డి నుంచి అధిష్ఠానం వరకు విన్నపాలు చేసుకుంటున్నారు.
- ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా విస్తరణ మాత్రం జరగడం లేదు.
- క్యాబినెట్ విస్తరణ ఊరిస్తూనే ఉంది
- ఈ నిశబ్ద వాతావరణంతో కొండంత ఆశ పెట్టుకున్న ఆశావహుల గుండెలు గుభేల్‌మంటున్నాయి.
- మంత్రివర్గంలో చోటు కోసం చాలా మంది ఆశావహులు కొండంత ఆశ పెట్టుకున్నారు.



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయ్యింది. అప్పటి నుంచి బుగ్గ కారు కోసం కొందరు నేతలు కంట్లో వత్తులేసుకుని ఎదురు చూస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడం ఏదో శుభవార్త తెస్తారని ఎదురుచూడడం.. ఢిల్లీ నుంచి వచ్చి విస్తవరణపై పెదవి విప్పకపోవడంతో డీలా పడిపోవడం సర్వ సాధారణమైపోయింది. ఈ నిశబ్ద వాతావరణంతో కొండంత ఆశ పెట్టుకున్న ఆశావహుల గుండెలు గుభేల్‌మంటున్నాయి. అసలు విస్తరణ ఉంటుందా? ఉంటే ఎప్పుడు ఉంటుంది? అంటూ గుర్రుగా ఉన్నారట ఎమ్మెల్యేలుగతేడాది డిసెంబర్ 7న సీఎంగా అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్ రెడ్డి..తనతో పాటు 11మందితో ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి - మిగతా3లో

# జైలు.. బెయిలు..



- అల్లు అర్జున్‌కు భారీ ఊరట...
- సంధ్య థియేటర్ ఘటనలో హైకోర్టు మధ్యంతర బెయిల్
- సంధ్య థియేటర్ దుర్ఘటనలో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన చిక్కడపల్లి పోలీసులు
- హైకోర్టులో క్వాష్ పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు
- క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలన్న న్యాయవాది
- ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు
- నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో అరెస్టైన నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ 14రోజుల రిమాండ్ విధించారు. దీంతో కేసును కొట్టేయాలంటూ అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం అల్లు అర్జున్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వాష్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తూ తక్షమే బెయిల్ మంజూరు చేసింది.

## చట్టం తన పని తాను చేసుకుపోతుంది

- ఇందులో తన జోక్యం ఏమీ ఉండదు
- చట్టం ముందు అందరూ సమానులే
- అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి..





## దేశ ఐక్యతకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్

- రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదు
- ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రత్నించింది
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- భారతదేశ సమున్నత విలువలకు అనుగుణంగా దేశ ప్రజలు రాజ్యాంగ నిర్మాణం చేశారు
- ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయి
- బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాల అభివృద్ధి



## ‘ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం’ స్ఫూర్తితో మహా కుంభమేళా

- ప్రజలందరినీ ఏకం చేసే మహా యజ్ఞమే కుంభమేళా
- ఎంతరెండరో సాధువులు, సన్యాసులు, రుషులు, పండితులు, సాధారణ ప్రజానీకం కలిసికట్టుగా మూడు నదుల సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తారు
- కులాల మధ్య అంతరాయాలు, మత ఘర్షణలు ఇక్కడ మటుమాయమవుతాయి
- వచ్చే ఏడాది జరిగే మహాకుంభ మేళా దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతను సమున్నత శిఖరాలకు చేరుస్తుంది



## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

- ఇద్దరు మావోయిస్టులు మృతి
- బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసుల కూంబింగ్
- ఘటనా స్థలంలో రెండు బోర్ గన్లు, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రి స్వాధీనం
- దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్టు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం

# అంతు చిక్కని రేవంత్ వ్యూహం

- ఉద్యమకారులకు అండగా... కాంగ్రెస్
- ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్‌కు ముద్రపడింది
- ఆ ముద్రను తొలగించేందుకు ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఉన్న కీలక కళాకారుల్ని, ఉద్యమకారుల్ని కాంగ్రెస్ తన వైపు తిప్పుకునేందుకు ట్రై చేస్తోందని టాక్
- ఇప్పటికే జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర గీతంగా గుర్తించి ఆ పాట రాసిన అందెశ్రీని తమ వైపు తిప్పుకోగలిగారు.



హైదరాబాద్

కాంగ్రెస్ ఏడాది ప్రభుత్వ పాలన వేడుకలు గులాబీ పార్టీకి కొత్త చిక్కులు తెచ్చి పెట్టాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గులాబీ పార్టీలో ఓ ఎమ్మెల్సీని డిఫెన్స్‌లోకి లాగింది. ప్రజా పరిపాలన వేడుకల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహానికి కొత్త రూపం ఇస్తూ.. సచివాలయంలో ఆవిష్కరించింది కాంగ్రెస్ పార్టీ. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన కొంతమందికి కళాకారులకు సర్కార్ కోటి రూపాయాల నజరానాలు ప్రకటించింది. పైగా ఇంటి స్థలాన్ని కూడా ప్రకటించింది. ఇదంతా బాగానే ఉంది కానీ. నజరానా ప్రకటించిన జాబితాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పేరు కూడా ఉండడం పెద్ద చర్చకు దారితీసింది.కవి గోరటి వెంకన్న.. తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. తన రాగాలతో ఉద్యమ స్ఫూర్తి రగిలించారు. తెలంగాణ ప్రజల్ని ఉద్యమం వైపు నడిపించారు. ప్రజాకవి గోరటి వెంకన్న హృదయమంతా పాటల సవ్వడితోనే - మిగతా3లో



## ఇకనైనా రైతులకు క్షమాపణ చెప్పి కేసులు రద్దు చెయ్యి

### సీఎం రేవంత్‌కి కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్

లగచర్ల రైతుకు బేడీలు వేసిన ఘటనలో కంది సెంట్రల్ జైలు జైలర్ సంజీవరెడ్డిని సస్పెండ్ చేయడంతో పాటు సూపరింటెండెంట్ సంతోష్ రాయ్‌పై విచారణకు ఆదేశిండంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలు లో పెట్టడం ఓకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఓకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని - మిగతా3లో

## మాదిగల ఐక్య సంక్షేమ సంఘం
# రాష్ట్ర ఉపాధ్యక్షులకు ప్రధాన కార్యదర్శికి సన్మానం

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబరు 13:** మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షులు రామ్ సారయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి పవిత్ర లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ పట్టణంలో ప్రజా సంఘాల దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి పిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ హాజరై రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లను ఘనంగా సన్మానించారు ఇట్టి సంఘాన్ని వేదికగా చేసుకొని దళిత సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా ఏకతాటి పైన తీసుకురావడానికి కృషి చేస్తామని తెలియజేశారు ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో సభ అధ్యక్షులుగా వేల్పుల రత్నం నిర్వహించగా కార్యక్రమంలో పాల్గొన్న బొడిగె మల్లయ్య మట్టెడ ప్రకాష్ అంబాల రవీందర్ కట్కూరి రాజేందర్ రామ్



రాజేశ్వర్ వేల్పుల ప్రభాకర్ బత్తుల రాజలింగం బొడ్డు ఐలయ్య మాదుగుల ఓదెలు మొలుగూరి కొమరయ్య మోరే సతీష్ తిప్పారపు భువన చంద్ర ఇమ్మడి వేణు రొంటాల కుమారస్వామి శనిగరం భాస్కర్ ఇమ్మడి రాజయ్య దాట్ల ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు

## ఎల్లారెడ్డి పేట శివాలయంలో
# ఘనంగా అంకురార్పణ వేడుకలు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 13:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని పురాతన శివాలయంలో శుక్రవారం అంకురార్పణ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకులు రాచర్ల హనుమాండ్లు శర్మ, వైదిక నిర్వహణ బ్రహ్మ శ్రీ వేలేటి ఫణీంద్ర శర్మ రాచర్ల దయానంద్ శర్మ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేద పఠనం, గణపతి పూజ పుణ్యాహ వచనం పంచాగ వ్యప్రాశన, యతీ లభ్య ప్రాసన, దీక్షా దరణ నవగ్రహ యోగిని వాస్తు క్షేత్ర పాలక పూజ, సర్వతో భద్ర మంటపారాధన అగ్ని ప్రతిష్ట అవహిత దేవతా హవనం నీరాజనం కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం ప్రదోష కాల పూజ మూల మంత్ర హవనం జలాది వాసం, రాజోపచారాలు, మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 15 న ఆదివారం ఉదయం 4.10 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట, ఉదయం 8 .50 నిమిషాలకు ధ్వజస్తంభ ప్రతిష్ట శిఖర ప్రతిష్ట మహోత్సవం జరుపనున్నారు. ఎల్లారెడ్డి పేట గ్రామ పురోహితులు రాచర్ల దయానంద్ శర్మ ఇందిరా రాణి





దంపతులు కుమారుడు శ్రీపాద శర్మ ల స్వంత ఖర్చులతో ఆలయంలో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఎల్లారెడ్డి పేట గ్రామానికి చెందిన అల్లం రాజం సులోచన దంపతులు స్వంత ఖర్చులతో ఆలయంలో బోరు మోటారు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి శ్రీనివాసు గుప్తా బొమ్మ కంటి రవీందర్ గుప్తా నంది కిషన్ బొమ్మ కంటి రాజయ్య గుప్తా గంప నాగేంద్రం గుప్తా, శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డం జితేందర్ సనుగుల ఈశ్వర్,శ్రీ లక్ష్మీ కేశవ పెరుమాళ్ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పారి పెల్లి రాంరెడ్డి, రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుండాడి వెంకట్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి బచ్చు పెద్ద మల్లేశం గుప్తా పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, రావుల ముత్యం రెడ్డి, బొందుగుల మార్కండేయ గుప్తా, గాజుల దాసు పబ్బా శేఖరం గుప్తా నవ్వోత్ రాము గుప్తా తోట బాలయ్య గుప్తా దీటీ నర్సయ్య శంకర్ గోదా గోష్టి మహిళా భక్త బృందం,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బట్టలు ఇస్త్రీ చేస్తూ గుండె పోటు తో షాపు లోనే మృతి






**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 13:** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన రజకుడు పెద్దూరి మల్లయ్య బట్టలు ఇస్త్రీ చేస్తూనే గుండె పోటుకు గురై షాపులో నే మృతి చెందాడు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది పెద్దూరు మల్లయ్య రజక వృత్తి చేసుకుంటూ,బట్టలు ఇస్త్రీ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బట్టలు ఇస్త్రీ చేస్తూ గుండెపోటుతో మరణించారు షాపు లోనే పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మల్లయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడు మల్లయ్య కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మల్లయ్య మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బందువులు గ్రామస్థులు కోరారు.

## డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నానని
# నిందలు వేయడం సరికాదు- ఏలిజాల ప్రవీణ్

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబరు 13:** మాల సంఘం పేరు చెప్పుకొని డబ్బులకు వసూలు పాల్పడుతున్నట్లు వడ్లమూరి కృష్ణ స్వరూప్, డాక్టర్ వివిల్ రాజు ఆరోపణలు చేయడం సరి కాదని మాజీ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిజాల ప్రవీణ్ అడ్డ గూడూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలిజాల ప్రవీణ్ మాట్లాడుతూ.. మన సంస్థ నడవాలంటే ప్రతి నెల డబ్బులు పంపించాలని ఒత్తిడికి గురి చేయడంతో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తప్పుకున్నానన్నారు. నా మీద నిందారోపణలతో గత కొద్ది రోజుల క్రితం వాట్సాప్ గ్రూప్ లలో తుంగతుర్తి, అడ్డ గూడూరు మండలాల్లో వసూళ్లకు పాల్పడుతున్నట్లు నా గురించి పోస్ట్ చేయడం అసత్య ప్రచారాలు చేసి నాపై నిందలు వేయడం సరికాదన్నారు. నేను వసూళ్లకు పాల్పడినట్లు నిరూపించాలని అన్నారు. మాల మహానాడుకు సంబంధించిన వ్యక్తితో ప్రెస్ నోట్ ఇవ్వకుండా మన కులానికి చెందని వ్యక్తితో ప్రెస్ నోట్ ఎలా పంపిస్తారో చెప్పాలని వడ్లమూరి కృష్ణ స్వరూప్,డాక్టర్ వివిల్ రాజు ను సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నా మీద అసత్య ఆరోపణలు చేస్తూ చెయ్యని నిందను నిజ



నిరూపణ లేకుండా ఇలా ఆరోపణలు చేయడం సమంజసం కాదని నిరూపించేంతవరకు దేనికైనా సిద్ధంగా ఉంటానని చేయని నేరాలు నాపై రుద్దడం సరికాదన్నారు.

## బండరు పల్లి వద్ద ఇసుకను తరలిస్తున్న టిప్పర్ ల పట్టివేత

– మండలం ఎస్సై శేఖర్

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబరు 13:** అనుమతులు లేకుండా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన 5 ఇసుక బెంజ్ టిప్పర్ లను బండరుపల్లి గ్రామం దగ్గర అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 5 బెంజ్ టిప్పర్ లను పోలీసులు పట్టుకొని స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని చిన్న చింతకుంట మండలం ఎస్సై శేఖర్ హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



## సిఎం రిలీఫ్ ఫండ్
## చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబర్ 13:** సైదాపూర్ మండల వెన్నంపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో పంపిణీ చేశారు. వెన్నంపల్లి గ్రామానికి చెందిన మొలుగురి కొమురయ్య 35 వేల ఐదు వందలు అంతగిరి రమేష్ అరవై వేల చెక్కులను గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మారుపాక తిరుపతి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పరకాల రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ సారబుడ్ల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కంది తిరుపతి రెడ్డి బండ శివానంద రెడ్డి,డి సి రాజేందర్,కొంపల్లి తిరుపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారుపాక వినయ్ మారుపాక సుమన్,బండి రమేష్ బీసీ నర్సయ్య,కొర్మి రమణ మొలుగూరి ఐలయ్య, ములుగు రవి చిట్టి మల్ల నరేష్ అందే మచ్చయ్య,ఇజ్జి గిరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన కంతుల శంకర్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబరు 13:** హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంతుల శంకర్ గవర్నర్ బండారు దత్తాత్రేయ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జరిగిన ఓ కార్యక్రమంలో గవర్నర్ ను ఘనంగా సన్మానించారు.



## రాష్ట్ర మంత్రివర్గంలో బీర్ల ఐలయ్య కు చోటు కల్పించాలి

... పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబర్ 13 :** పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ సోదరులు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి దక్కాలని కోరుతూ ఆలేరు పట్టణంలోని మర్కజ్ మక్కా మసీదులో శుక్రవారం నమాజ్ లో పాల్గొని అల్లాను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎంఏ ఎజాజ్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజల యోగక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి నయీమొద్దీన్ ఎండి గౌస్ చోటు మియా కలీ ముల్లా ఎండి ఖలీల్ బాబా గూడుమియా పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ బాల్య మిత్రుడికి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన స్నేహితులు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి డిసెంబర్ 13:** సింగాపూర్ గ్రామానికి చెందిన నీరటి కిరణ్ (37) పది రోజుల క్రితం మరణించగా ఆదివారం తన తోటి బాల్య మిత్రులు తనతో పాటుగా డిగ్రీ చదువుకున్న మిత్రులు చలించి పోయి వాట్సాప్ వేదికగా ఒకరికొకరు చర్చించుకుని తమకు తోచిన 22.500 ఇరువై రెండు వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని జమ చేసి నీరటి కిరణ్ కుటుంబానికి సభ్యులకు అందజేసి స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. స్నేహితుడిని ఆర్థికంగా ఆదుకున్నందుకు గ్రామస్థులు వారి స్నేహ బంధాన్ని అభినందించారు ముందు తరాలకు మీ స్నేహబంధం ఆదర్శంగా ఉంటుందని గ్రామస్థులు అన్నారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ఇజ్జిగిరి శ్రీకాంత్ ఆర్ కానిస్టేబుల్, ఇజ్జిగిరి సంపత్, విజేందర్ రెడ్డి వంగల సాగర్ రెడ్డి చందర్ మిగతా మిత్రులు ఉన్నారు.



## అయ్యప్ప స్వాములకు పంతం కృష్ణ అన్న ప్రసాద వితరణ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబర్ 13:** ఆలేరు పట్టణంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ రాధిక దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వితరణ చేశారు అయ్యప్ప స్వాములు మొరిగాడి వెంకటేష్ గౌడ్ పాశికంటి శ్రీనివాస్ అంబాల హరీష్ గౌడ్ గంగేష్ మల్లెల శ్రీకాంత్ పూల శ్రీనివాస్ సూదగాని సాగర్ కృష్ణ రవి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సుచిత్ర నుండి కొంపల్లి ఫ్లై ఓవర్ పనుల వల్ల వాహనదారులకు దారి మళ్లింపు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 13:** సుచిత్ర నుండి 44 వ జాతీయ రహదారి పై నూతనంగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్ కారణంగా వాహన దారులు దారి మళ్లింపు నిబంధనలు పాటించాలని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు ఒక ప్రకటన లో తెలిపారు. ఆల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు ఫ్లైఓవర్ పనులు రేపటి నుంచి ప్రారంభం అవుతున్నాయి. కొంపల్లి నుంచి సుచిత్ర వైపు వెళ్లే వాహనాలను రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి సర్వీస్ రోడ్డు ద్వారా పోలీస్ స్టేషన్ ముందర గా సుచిత్ర నుంచి కొంపల్లి వైపు వెళ్లే వాహనాలను పిల్లర్ నెంబర్ 4 వద్ద సర్వీస్ రోడ్డు నుంచి ఎన్ సి ఎల్ బస్ స్టాప్ మీదుగా మళ్లించడం జరుగుతుందన్నారు. కావున వాహన దారులు డి- మార్ట్ నుంచి సెయింట్ అన్స్ స్కూల్ వైపు మరియు ఏన్సెఈల్ బస్సు స్టాప్ నుంచి సురక్ష హాస్పిటల్ వైపు సర్వీసు రోడ్డు మీదుగా ఆపోజిట్ డైరెక్షన్ లో వాహనాలను అనుమతించ బడవని తెలిపారు. కావున ఇట్టి విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించ వల్సిందిగా వాహనదారులను అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు కోరారు.

## కన్నె స్వామి రుద్ర వసంత్ కుమార్ నివాసంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబర్ 13:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని తిలక్ రోడ్ లో శు క్రవారం రోజున రుద్ర వసంత్ కుమార్ కన్నె స్వామి ఇంట్లో అయ్యప్ప పడిపూజ ను కోరుట్ల పట్టణ పురోహితులు పాలెపు రామ్ శర్మ వైదిక నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి, సుబ్రహ్మణ్య,అయ్యప్ప స్వాముల మూర్తులకు పంచామృతాభిషేకాలు నిర్వహించి పడిని వెలిగించారు. భజన, పేట తుళ్ళి, శరణు ఘోష లతో స్వాములు భజన నిర్వహించారు. గురు స్వాములు జుంబర్తి రమేష్, గట్ల ఆనంద్, ప్రశాంత్,సాయి, అయ్యప్ప ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ తోట రాజు,రవి గౌడ్ గడ్డం మధు, రుద్ర శ్రీనివాస్, రవి కుమార్, శ్రీధర్, ఆనంద్ బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో మరణించిన హిందువులకు కోరుట్ల హిందూ సంఘాల కొవ్వొత్తుల నివాళులు





**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబర్ 13:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో స్థానిక కార్గిల్ చౌక్ చౌరస్తాలో బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందువులపై జరుగుతున్న హింసకు అఘాయిత్యాలకు, వ్యతిరేఖంగా నిరసన తెలుపుతూ బంగ్లాదేశీ జిహాదీ చేతిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక బంగ్లాదేశ్ హిందువుల ఆత్మ శాంతి కోసం కోరుట్ల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకనైనా హిందువులు మేల్కొని ఐకమత్యంతో సోదర భావంతో మెలగాలని మోదీ చెప్పినట్లుగా "ఏక్ హై తో సేఫ్ హై" అనే విధంగా నడుచుకొని కలిసికట్టుగా మమేకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షుడు బింగి వెంకటేష్,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,
సంకు సుధాకర్, కౌన్సిలర్ మాడవేణి నరేష్, బిజెపి సీనియర్ నాయకులు చిరుమల్ల ధనంజయ, తిరుమల వాసు, పోతుగంటి శ్రీనివాస్, గుంటుక ప్రసాద్, విద్యాసాగర్, ఉరుమడ్ల చరణ్ స్వామి, బిజెవైఎం నాయకులు సడిగె మహేష్, కలాల సాయి చంద్, సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ ఒడ్నాల రామారావు హిందు వాహిని కోరుట్ల పట్టణ అధ్యక్షుడు బాలె మహేష్ కుమార్ హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు అమర్ నాథ్ యువ వాహిని ప్రముఖ్ కునారపు గణేష్ ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ రవి విహెచ్ పి కన్వీనర్ గజం రాజ్ కుమార్ జన సేన నాయకులు సాయి కృష్ణ,జగదీష్,శశి అల్లె మురళి అల్లె వంశీ, జక్కుల ప్రవీణ్, శ్రీనివాస్, బాలె విశ్వ తేజ అన్ని హిందూ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్తులు సత్తా చాటాలి

### మోకు దెబ్బ నాయకులు రమేష్ గౌడ్ పిలుపు

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 13 :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడ కులస్థులు బరిలో ఉండి విజయం సాధించి తమ సత్తా చాటాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ కంఠ మహేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మోకు దెబ్బ మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మోకు దెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థులు రాజకీయాలకు అతీతంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యత చాటాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో కుల సంఘం నిర్ణయానికి కట్టుబడి తమ సామాజిక అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. మండలం లోని అన్ని గ్రామాలలో మెజారిటీ కులస్థులు గౌడ సామాజిక వర్గం ఉంటుంది. అందుచేత అగ్ర వర్ణాల ఉచ్చులో పడకుండా మన ఓట్లు మనమే వేయించుకోవాలన్నారు.సర్పంచ్ ఎంపిటిసి జడ్పిటిసి ఎంపీపీ సొసైటీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకుని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పౌరుషాన్ని గౌడ కులస్థులు చూ పెట్టాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని



వెంకట్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్ డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్ నాతి రాజేంద్ర ప్రసాద్ గౌడ్ సట్ల రమేష్ గౌడ్ మేడపల్లి ఐలయ్య గౌడ్ చుక్క సాంబయ్య గౌడ్ తడుక బీం గౌడ్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

**మోకు దెబ్బ మండల కమిటి ఎన్నిక**

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ నల్లబెల్లి మండల కమిటీ ని ఎన్నుకున్నారు మండలం అధ్యక్షులు గా మేడిపల్లి రాజు గౌడ్ గౌరవ అధ్యక్షులు గా కోటగిరి నారాయణ గౌడ్ ఉపాధ్యక్షులుగా పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్ కోశాధికారి గా ముత్యాల కుమార్ గౌడ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మచ్చిక రవి గౌడ్ కార్యవర్గ సభ్యులు గా నాగపూరి సాగర్ గౌడ్ లను ఎన్నుకున్నారు

## బిఆర్ఎస్ నాయకులు డ్రామాలు ఆపకపోతే ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

### బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు పనులను ఎందుకు పూర్తి చేయలేక పోయారు ఉనికి కాపాడుకోవడానికే బిఆర్ఎస్ ధర్నా డ్రామా



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 13:** కాంగ్రెస్ ప్రజా పాలన పై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, తమ ఉనికిని కాపాడుకోవడానికి బిఆర్ఎస్ కు చెందిన పాలకవర్గం, నాయకులు ధర్నాలు చేస్తూ డ్రామా మొదలు పెట్టారని బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శు క్రవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిధులు ఉన్నాయి.. పనులు ప్రారంభించడం లేదని అబద్ధపు మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వాపోయారు. టెండర్లు అయినా పనులకు నిధులు మంజూరై వెనక్కి వెళ్తే ఆ నిధులను ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెచ్చాడని గుర్తు చేశారు.
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు పనులను ఎందుకు పూర్తి చేయలేక పోయారని ప్రశ్నించారు.వారు చేసిన ధర్నాను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. అలాగే వనపర్తి రోడ్డుకు రెండు వైపులా ఉన్న ఇళ్లను పూర్తి స్థాయిలో ఎందుకు కూర్చోలేక పోయారని ప్రశ్నించారు బిఆర్ఎస్ కు చెందిన నాయకుల ఇల్లు కూల గొట్టకుండా అట్లాగే ఉంచడాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా డ్రామాలు ఆపకపోతే ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు.ఎమ్మెల్యే మేఘా రెడ్డిని , ప్రభుత్వాన్ని తప్పు పడుతున్నారు కనుక అదే వనపర్తి రోడ్డుపై ప్రజలతో చర్చ చేద్దాం అని, ఎవరిది తప్పో ప్రజలే చెప్తారని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆయన సవాల్ విసిరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎల్ల స్వామి,మార్కెట్ వైస్ ఛైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, నాయకులు దయాకర్ రెడ్డి, ఎస్సి సెల్ నాయకులు గంధం రంజిత్ కుమార్,ఎండి.షకిల్, వెంకటేష్ సాగర్ ,యుగంధర్ రెడ్డి, గంధం రాజశేఖర్, రాముడు, సురేందర్ గౌడ్,శివ పాల్గొన్నారు.

# తిరుగులేని శక్తిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి...

### వనపర్తి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో,సీఎం దీవెనలతో ప్రాంతం అభివృద్ధి...

### ఆశీర్వదించిన ప్రజల రుణం తీర్చుకుంటున్న టిఎంఆర్

### ఏడాది పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 13:** ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ఆశీర్వదిస్తే వారి రుణాన్ని తీర్చుకోవడం వొదిలేసి కక్ష్య సాధింపులకు పాల్పడిన పాలకులను గత ప్రభుత్వంలో చూశాం.. కానీ నేడు ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ప్రజల రుణం తీర్చుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.అందులో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి భారీ మెజార్టీ తో ప్రజలు ఆశీర్వదించారు. గడిచిన ఏడాదిలో పాలనను చూస్తే ఆ అవకాశాన్ని ఆయన అందిపుచ్చుకుంటున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని ప్రజల నుంచి మాటలు వినిపిస్తున్నాయి.. నియోజకవర్గంలో ఎవరికి కష్టం వచ్చినా పార్టీలకతీతంగా వారు పని చేస్తున్నారు. ప్రజలకు అండగా ఉంటున్నారు. అనారోగ్యంతో ఆపదలో ఉన్నవారికి తక్షణమే ఎల్ఓసిలు మంజూరు చేయిస్తూ వారికి నేను ఉన్నాను అంటూ ధైర్యం ఇస్తున్నారు. మరో వైపు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నారు. ఎవరైనా చనిపోతే మేఘన భరోసా కింద 5000 ఐదు వేల ఆర్థిక సాయం అందిస్తున్నారు.

**నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు తో ముందుకు**

ప్రభుత్వం నుంచి మంజూరయ్యే సంక్షేమాలు పంపిణీ చేయడమే కాకుండా ఆయన నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారు.ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్నారని చెప్పవచ్చు. గత పాలకులు పదేళ్లు ఉన్నా గాని వనపర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేయడమే వారు పనిగా పెట్టుకుని నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని ప్రజల నుంచి అభిప్రాయం వ్యక్తం అవుతుంది.కేవలం ఏడాది పాలన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్ల కోసం 35 కోట్ల రూపాయలు మంజూరు చేసి టెండర్లు పూర్తి చేశారు. పెబ్బేరు ను నూతన రెవెన్యూ డివిజన్ చేసి.. జిల్లా కేంద్రంలో ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెబ్బేరు లో 30 పడకల ఆస్పత్రిని నిర్మించ బోతున్నామని చెప్పారు. జేఎన్టీయూ శాశ్వత భవనం కోసం 100 కోట్ల రూపాయల తో ప్రతిపాదనలు ఉన్నాయని, మరో సీఐ సర్కిల్ తీసుకు వస్తున్నామని, వీరాయిపల్లి వేరుశెనగ పరిశోధన కేంద్రం కోసం ఎంపీ ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పెట్టారు.అంతే కాదు నియోజకవర్గంలో ఉంటూ ప్రజా సేవకు పరిమితమయ్యారు.ఇక రాబోయే రోజుల్లో రిజర్వేషన్లు మారితే తప్ప నియోజకవర్గంలో



తిరుగులేని శక్తిగా వారు మారుతారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో మండలాల్లో ఆయన పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరిస్తున్నారు.దీనితో ప్రజలకు మరింత దగ్గర అయ్యారని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు


## మెట్ పల్లి ఎస్సై గా పబ్బ కిరణ్ కుమార్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 13:** మెట్ పల్లి ఎస్సై గా పబ్బ కిరణ్ కుమార్ ను నియమిస్తూ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు మెట్ పల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మంద చిరంజీవి ని నిజామాబాద్ జిల్లా నందిపేట కు బదిలీ కాగా మల్లాపూర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కిరణ్ కుమార్ ను మెట్ పల్లి ఎస్సై గా నియమించినట్లు అలాగే మెట్ పల్లి పట్టణ రెండవ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న కే రాజు ను మల్లాపూర్ ఎస్సై గా నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు

### మెట్ పల్లి అయ్యప్పస్వామి ఆలయంలో

# అంగరంగ వైభవంగా మహా పడిపూజ





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 13:** మెట్ పల్లి పట్టణం లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం రోజున కేరళ మలయాళ తాంత్రిక గురుస్వామి సంజీవ నంబూద్రి స్వామి కరకమలములచే అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న మాడి శెట్టి నవీన్ స్వామి అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. మొదట కలశ స్థాపన నిర్వహించి గణపతి పూజ సుబ్రమణ్య స్వామి పూజ అంతరం అయ్యప్ప స్వామి మహా పడి పూజ నిర్వహించారు ఆలయాన్ని వివిధ రకాల పువ్వులతో అందంగా అలంకరించారు కేరళ మలయాళ తాంత్రిక పూజారి సంజీవ నంబూద్రి గురుస్వామి తాంత్రిక పద్ధతి లో పడి పూజ నిర్వహించారు దివ్య పదునేటాంబడిని పూలతో అలంకరించి పూజలు నిర్వహించి పడి వెలిగించగ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ఆలయ వ్యవస్థాపకులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు టీ పీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ స్థానిక అయ్యప్ప దీక్ష గురు స్వాములు మంత్రి అంజయ్య గంగుల వివేక్ దొమ్మటి ప్రవీణ్ బాశెట్టి హరీష్ ఉజ్జగిరి శ్రీనివాస్ చేపూరి రాము గంప శ్రీనివాస్ మాడి శెట్టి ప్రభాకర్ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి మర్రి నర్సయ్య అయ్యప్ప దీక్ష దారులు మహిళలు భక్తులు పాల్గొన్నారు

# దేశ ఐక్యతకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్

**న్యూఢిల్లీ:** రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదని కాంగ్రెస్‌ను ఉద్దేశించి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రత్నించిందని విమర్శించారు. భారత రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75వ పడిలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్లమెంటులో ప్రత్యేక చర్చ జరిగింది. ప్రభుత్వం తరఫున రాజ్‌నాథ్ సింగ్ ఈ చర్చను ప్రారంభించారు. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి నైతిక దిక్సూచి అని, ప్రతి వ్యక్తికి బలమైన గుర్తింపును అందిస్తుందని పేర్కొన్నారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు "భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళు అయిన సందర్భంగా ఈ సభకు, దేశ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవనానికి సంబంధించిన అన్ని కోణాలను స్పృశిస్తూ జాతి నిర్మాణానికి రాజ్యాంగం మార్గం ఏర్పరిచిందని చెప్పగలను. భారతదేశ సమున్నత విలువలకు అనుగుణంగా దేశ ప్రజలు రాజ్యాంగ నిర్మాణం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని మా ప్రభుత్వం సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కాస్ విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ స్ఫూర్తితో, భారత రాజ్యాంగంలో రాసిన ధర్మానికి అనుగుణంగా పని చేస్తోంది. ప్రగతిశీల, ఇన్‌క్లూజివ్, ట్రాన్స్‌పర్మేటివ్ రాజ్యాంగం మనది. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి కూడా దేశ ప్రధాని కావచ్చు, రాష్ట్రపతి కావచ్చు" అని రాజ్‌నాథ్ తన చర్చలో పేర్కొన్నారు.

పోస్ట్‌కలోనియల్ డెమొక్రసీలు, వారి రాజ్యాంగాలు ఎంతోకాలం మనలేదని, కానీ భరత రాజ్యంగం ఎన్ని సవాళు ఎదురైనా మౌలిక స్ఫూర్తిని కోల్పోకుండా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా కీలక భూమిక పోషిస్తోందని రాజ్‌నాథ్ అన్నారు. రాజ్యాంగ కస్టోడియన్‌గా సుప్రీంకోర్టు పాత్రను అంతా అంగీకరిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ అనే మాట ఇవాళ వినిపిస్తోందని, అది అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఎవరు రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నారు, ఎవరు గౌరవించడం లేదనే విషయాన్ని కూడా మనం అవగతం చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు.

## అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలా సీతారామన్.. వరుసగా ఆరోసారి చోటు



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఫోర్బ్స్ విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో చోటు సాధించారు. ఫోర్బ్స్ ఏటా వ్యాపారం, వినోదం, రాజకీయ, దాతృత్వం తదితర రంగాల నుంచి ప్రభావవంతమైన వ్యక్తుల ర్యాంకింగ్‌లను విడుదల చేస్తుంటుంది. ఈ ఏడాది కూడా ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో భారత్ నుంచి మొత్తం ముగ్గురికి చోటు దక్కింది. అందులో నిర్మలమ్మ తొలి స్థానంలో నిలిచారు. ఇక వరుసగా ఆరో సంవత్సరం ఈ జాబితాలో ఆమె చోటు దక్కించుకోవడం విశేషం. శక్తిమంతమైన మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ తొలిసారి 2019లో చోటు దక్కించుకున్నారు. ఆ ఏడాది ఆమెకు 34వ ర్యాంక్ దక్కింది. 2020లో 41వ స్థానం, 2021లో 37వ స్థానం సాధించిన ఆమె 2022లో 36వ స్థానం, 2023లో 32వ స్థానంలోనిలిచారు. ఇప్పుడు 28వ స్థానంలో చోటు దక్కించుకోవడం విశేషం. ఏటా తన స్థానాన్ని మెరుగుపరుచుకుంటూ వస్తున్నారు. ఇక నిర్మలమ్మ తర్వాత ఈ జాబితాలో ప్రముఖ ఐటీ సంస్థల్లో ఒకటైన హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్, హెచ్‌సీఎల్ కార్పొరేషన్ సీఈవో అయిన రోష్ని నాడార్ మల్హోత్రా 81వ స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బయోకాన్ లిమిటెడ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా 82వ స్థానంలో ఉన్నారు.

# ఇది సంవిధాన్...సంఘ్ బుక్ కాదు

**న్యూఢిల్లీ:** దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమని గతం గురించే బీజేపీ మాట్లాడుతుందని, ఆయన జ్ఞాపకాలను చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని, అయినప్పటికీ స్వాతంత్ర్య పోరాటం, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను ఎవరూ చెరిపివేయలేరని లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. గత పదేళ్లలో దేశ ప్రగతి కోసం ఏం చేశారో, ఇప్పుడేం చేస్తున్నారో వాళ్లు మాట్లాడాలని అన్నారు. ఇది సంవిధాన్ అనీ సంఘ్ బుక్ కాదని విమర్శించారు. భారత రాజ్యాంగం 75వ వసంతంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో దీనిపై ప్రత్యేక చర్చలో ప్రియాంక మాట్లాడారు. అదానీ అంశంపై ప్రభుత్వం చర్చించేందుకు భయపడటం వల్లే వ్యూహాత్మకంగా లోక్‌సభను సజావుగా నడవనీయడం లేదని విమర్శించారు. రాజ్యాంగంపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కూడా సభకు హాజరయ్యారు.




"సంభాల్ బాధిత కుటుంబాలకు చెందిన కొందరు నన్ను కలుసుకునేందుకు వచ్చారు. వారిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఒకరికి నా కుమారుడి వయస్సు ఉంటుంది. మరొకరికి 17 ఏళ్లు. వాళ్ల తండ్రి ఒక టైలర్. ఆయనకు ఒక డ్రీమ్ ఉంది. తన పిల్లలను బాగా చదివించి ఒకరిని డాక్టర్‌ను, మరొకరిని జీవితంలో స్థిరపడేలా చేయాలని అనుకునేవాడు. ఆయనను పోలీసులు కాల్చిచంపారు. తాను పెరిగి పెద్దయ్యాక తన తండ్రి కోరిక మేరకు డాక్టర్ అవుతానని 17 ఏళ్ల అద్నాన్ చెప్పాడు. అతని మనసులో అలాంటి ఆశలు, కలలకు అవకాశం కల్పించింది భారత రాజ్యాంగమే" అని ప్రియాంక అన్నారు.

కులగణన జరపకుండా కేంద్రం తప్పించుకుంటోందని ప్రియాంక గాంధీ విమర్శించారు. కులగణన ఇప్పటి అవసరమని, విధానాల రూపకల్పనకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోందని విమర్శించారు. భారత రాజ్యాంగ ఒక రక్షాకవచం వంటిందని, పౌరులకు న్యాయం, ఐక్యమత్యం, భావ ప్రకటనా స్వేచ్ఛకు కవచం అని అన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న వాళ్లు చాలా పెద్దమాటలే చెబుతూ, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయమనే కవచానికి తూట్లు పొడుస్తోందని తప్పుపట్టారు. ప్రైవీకరణతో రిజర్వేషన్లను బలహీన పరచే ప్రయత్నం చేస్తోందన్నారు.

ఉన్నావో అత్యాచారం, నిరుద్యోగం, వయనాడ్‌లో కొండచరియల వైపరీత్యం, ద్రవ్యోల్బణం వంటి అంశాలను ప్రియాంక తన చర్యలో ప్రస్తావించారు. ఉన్నావోలో అత్యాచార బాధితురాలి ఇంటికి వెళ్లానని, ఆమె తండ్రిని కలిసానని, వారు వ్యవసాయ భూమిని తగులపెట్టారని, సోదరులను కొట్టారని, తమకు న్యాయం జరగాలని ఆయన వాపోయారని సభ దృష్టికి ప్రియాంక తెచ్చారు. భారత రాజ్యాంగం మహిళలకు అధికారం ఇచ్చిందని, కానీ మహిళలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని, తన హక్కుల కోసం వారు మరో పదేళ్లు వేచిచూడాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతులకు భద్రత కల్పించడం లేదని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణానికి ఎలాంటి పరిష్కారం చూపించడం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ధనవంతులు ఇంకా ధనవంతులవుతుంటే, పేదవాళ్లు మరింత పేదవాళ్లవుతున్నారని ఆక్షేపించారు. పరోక్షంగా ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజల్లోకి వెళ్లేందుకు 'కింగ్'కు ధైర్యం సరిపోవడం లేదన్నారు. గత 15 రోజులుగా తాను పార్లమెంటుకు వస్తున్నానని, అనేక అంశాలు సభలో ప్రస్తావించాల్సి ఉన్నప్పటికీ ప్రధానమంత్రి కేవలం 10 నిమిషాలే సభలో కనిపించారని అన్నారు. చివరగా 'సత్యమేయ జయతే' అంటూ ప్రియాంక తన చర్చను ముగించారు.

## 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ కోరుతున్నా, ఆర్టికల్ 370 మాదిరిగా జరుగకూడదు

**శ్రీనగర్:** జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా దీనిపై స్పందించారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'పై బహిరంగ చర్చ జరుగాలని తాను కోరుతున్నట్లు తెలిపారు. జమ్ముకశ్మీర్ స్వయం ప్రతిపత్తికి సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు మాదిరిగా జరుగకూడదని చెప్పారు. 'ఈ బిల్లు ఇంకా పార్లమెంటు ముందుకు రాలేదు. దానిపై సభలో చర్చ జరుగుతుంది. చర్చ బహిరంగంగా ఉండాలి. 2019లో ఆర్టికల్ 370 రద్దు జరిగినట్లుగా ఇది ఉండకూడదు. ఈ బిల్లును బహిరంగంగా చర్చించాలి' అని మీడియాతో అన్నారు. కాగా, తమ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఎంపీలతో ఈ బిల్లు గురించి చర్చించి వారి అభిప్రాయం తెలుసుకుంటామని జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. పార్లమెంట్‌లో ఈ బిల్లుపై ఎలా ఓటు వేయాలో అన్నది వారికి చెబుతామని అన్నారు.



## జమ్మికుంట లో మహిళా సంఘాల ఆర్పీ ల ముందస్తు అరెస్టులు




**షణ్ముఖ వెలుగు జమ్మికుంట డిసెంబరు 13 :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల మహిళా సంఘం మున్సిపల్ ఆర్పి లను శుక్రవారం ఉదయం 6 గంటలకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన జమ్మికుంట పోలీసులు, వివరాల్లోకి వెళితే శుక్రవారం రోజున ఆర్పీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత, ఆదేశాల మేరకు శుక్రవారం రోజున హైదరాబాదులోని అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు, మహిళా సంఘాల ఆర్ పి సభ్యులు 30 మందితో కలిసి ముట్టడికి బయలుదేరుతున్న సమయంలో జమ్మికుంట పోలీసులు వీరిని అడ్డుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు, అనంతరం పోలీసులు సొంత పూచికత్తుపై మధ్యాహ్నం 12 గంటలకు వదిలిపెట్టారు ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆర్పీ లు ఎండి ఆ బేధా భాను, మాట్లాడుతూ గత కొద్ది కాలంగా చాలీ చాలని 6000 రూపాయల జీతంతో ఉదయం 8 గంటలకు మొదలుకొని రాత్రి 8 గంటల వరకు కష్టపడుతున్నామని మా కష్టాన్ని ఎవరు గుర్తించడం లేదని గత ఏడు నెలలుగా మాకు జీతాలు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి విషయాన్ని గ్రహించి మాకు 20,000 జీతంతో పాటు ఉద్యోగ భద్రతపై ఇన్సూరెన్స్, డ్రెస్ కోడ్ ఐడి కార్డులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, లేని క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ఆర్పీ ల మంతా ఏకమై నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్పీ లు టీ .దేవేంద్ర, పి రజిత, కే రజిత, అబేదా భాను, కే విజయలక్ష్మి, కే లత, ఎండి అసియా అంజుమ్, కే శారద, పి ఉమాదేవి లతో 30 మంది మహిళా ఆర్టీలు పాల్గొన్నారు...

## వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ ముళ్ళి పావని జంగయ్య

**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 13:** ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ లోని టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వాయిస్ ఫర్ గర్ల్స్ ,వాయిస్ ఫర్ బాయ్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వాయిస్ ఫర్ గర్ల్స్ వాయిస్ ఫర్ బాయ్స్ 2011లో ప్రారంభించబడింది. ఇది భారతదేశంలోని కౌమార దశలో ఉన్న, అట్టడుగున ఉన్న బాలికలు అబ్బాయిలతో పని చేసే ఎన్జీవో వాయిస్ ప్రభుత్వ తక్కువ ఖర్చుతో కూడిన ప్రైవేట్ పాఠశాలల్లో కార్యాచరణ ఆధారిత శిబిరాలను ఏర్పాటు చేశారాని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎదులాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామల అమర్, ఘట్ కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్, మాజీ డైరెక్టర్ జవ్వాజి సత్తయ్య, యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,ఎన్ఎస్ యుఐ మేడ్చల్ ఇంచార్జి సాయి చరణ్ రెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంకాగాంధీ తొలి స్పీచ్ ఎక్సలెంట్

లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ చేసిన తొలి ప్రసంగాన్ని ఆమె తల్లి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ మెచ్చుకున్నారు. ఇవాళ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్తున్న సోనియాగాంధీని.. ప్రియాంకాగాంధీ ప్రసంగంపై మీ అభిప్రాయం ఏమిటని మీడియా ప్రశ్నించగా.. ఆమె 'ఎక్సలెంట్' అని స్పందించారు. ఆ తర్వాత తన కారెక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఇటీవల ఎంపీగా గెలిచిన ప్రియాంకాగాంధీ.. ఇవాళ లోక్‌సభలో తొలిసారి ప్రసంగించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో జరుగుతున్న ప్రత్యేక చర్చలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ఆమె ఘాటు విమర్శలు చేశారు. దేశ పౌరులకు రక్షణ కవచం లాంటి రాజ్యాంగాన్ని బద్ధలు కొట్టేందుకు గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని విమర్శించారు. కులగణన విషయంలో ప్రభుత్వ తీరుపై కూడా ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. కులగణనపై ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తరచూ మాజీ ప్రధాని నెహ్రూ పేరెత్తడంపై కూడా ప్రియాంకాగాంధీ స్పందించారు. దేశానికి సంబంధించిన ప్రతి విషయానికి నెహ్రూనే బాధ్యులా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. శుక్రవారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో భద్రాతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. కాల్పుల అనంతరం ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు లభించాయన్నారు. ఘటనా స్థలంలో రెండు బోర్ గన్లు, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని తెలిపారు.

గురువారం దంకారుణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్-దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది.

పోలీసుల కథనం ప్రకారం.. దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్టు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో నారాయణ్‌పూర్ జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ) బలగాలతో పాటు దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లాల సీఆర్పీఎఫ్ దళాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టాయి. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వీరికి మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల మృతి చెందారు. కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు బస్తర్ డివిజన్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 217 మంది మావోయిస్టులు మృతిచెందారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com